క్లుప్తంగా

కెమిస్ట్రీ గెస్ట్ లెక్చరర్ పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం

నిడదవోలు: స్థానిక ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో ఖాళీగా ఉన్న కెమిస్ట్రీ గెస్ట్ లెక్చరర్ పోస్టుకు అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ బి.మేరి సుజాత గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎమ్మెస్సీ కెమిస్ట్రీ ఉత్తీర్ణులైన అభ్యర్థులు ఈనెల 18వ తేదీ లోపు కళాశాలలో బయోడేటా, విద్యార్హతల ధ్రువీకరణ పత్రాలతో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈనెల 19వ తేదీన ఇంటర్వ్యూ, డెమో తరగతులు నిర్వహించి గెస్ట్ లెక్చరర్‌ను ఎంపిక చేస్తామని ఆమె పేర్కొన్నారు.

అన్నదాన పథకానికి విరాళం


ఆలయంలో విరాళం అందజేస్తున్న దాతలు

దేవరపల్లి: స్థానిక అయ్యప్పస్వామి ఆలయం వద్ద నిర్వహిస్తున్న శాశ్వత అన్నదాన పథకానికి దాతలు విరాళాలు ఇచ్చి నిర్వాహకులకు సహకరిస్తున్నారు. గ్రామానికి చెందిన దాసరి శ్రీరామ్ ప్రసాద్, డాక్టర్ పుష్పావతి దంపతులు బుధవారం రూ.25 వేలు విరాళంగా అందజేశారు. విరాళాన్ని ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు.

18న వైఎస్సార్ సీపీ నియోజకవర్గ సమావేశం

దేవరపల్లి: గోపాలపురం నియోజకవర్గం వైఎస్సార్ సీపీ విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశం దేవరపల్లి మండలం యర్నగూడెంలోని ఆర్ కన్వెన్షన్ హాల్లో ఈ నెల 18న మధ్యాహ్నం 3 గంటలకు నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ మంత్రి తానేటి వనిత అధ్యక్షతన జరగనుంది. ఈ విషయాన్ని పార్టీ దేవరపల్లి మండల కన్వీనర్ కూచిపూడి సతీష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశంలో ఉభయ గోదావరి జిల్లాల రీజనల్ కో ఆర్డినేటర్, శాసన మండలి ప్రతిపక్ష నేత బొత్సా సత్యనారాయణ, జిల్లా అధ్యక్షులు చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ, రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షుడు జక్కంపూడి రాజా, రాజమహేంద్రవరం పార్లమెంట్ ఇన్‌చార్జి డాక్టర్ గూడూరి శ్రీనివాస్ హాజరవుతున్నట్టు ఆయన తెలిపారు. నియోజకవర్గంలో పార్టీ శ్రేణులు, ప్రజాప్రతినిధులు, మహిళలు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

షిఫ్ట్ ఆపరేటర్లను వెంటనే విధుల్లోకి తీసుకోవాలి

నిడదవోలు: జిల్లాలో వివిధ రాజకీయ కారణాలతో తొలగించిన షిఫ్ట్ ఆపరేటర్లను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.బాలకాశి డిమాండ్ చేశారు. ఏపీ ఈపీడీసీఎల్‌లో విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని నిడదవోలు సబ్‌స్టేషన్ వద్ద గురువారం నిరసన వ్యక్తం చేశారు. విజయవాడలో ఏపీఈపీడీసీఎల్ సీఎండీ పృథ్వీరాజ్‌ను కలిసి న్యాయమైన డిమాండ్ల పరిష్కరించాలని కోరుతూ ఈనెల 11వ తేదీన వినతిపత్రం అందించామని బాలకాశి తెలిపారు. ఈకార్యక్రమంలో ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ వర్కర్స్, యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్‌కు అంతరాయం

నిడదవోలు రూరల్: పురుషోత్తపల్లి సబ్‌స్టేషన్ పరిధిలోని విజ్జేశ్వరం, డి.ముప్పవరం, పందలపర్రు, పురుషోత్తపల్లి గ్రామాల్లో విద్యుత్ లైన్ల మరమ్మతుల కారణంగా శుక్రవారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్టు ట్రాన్స్‌కో ఈఈ ఎన్.నారాయణ అప్పారావు తెలిపారు.

లంకల కోత.. రైతుకు వాత

- వరద వస్తే రైతుల గుండెల్లో గుబులు
- నదీగర్భంలో కలిసిపోతున్న లంకభూములు
- ఇప్పటి వరకు 2వేల ఎకరాలు మాయం
- 20 ఏళ్లుగా గ్రోయిన్లు నిర్మించని వైనం


తీపర్రు వద్ద అండలు విరిగి నదీగర్భంలో కలిసిపోతున్న లంక


ఉసులుమర్రు వద్ద కోతకు గురవ్వడంతో 20 మీటర్లలే ఉన్న లంక

పెరవలి: గోదావరి వరద వచ్చిందంటే లంక రైతుల గుండె గుబేలుమంటుంది. వరద ఎంత ఎక్కువ స్థాయిలో వస్తే లంక భూములకు అంత తీవ్ర స్థాయిలో నష్టం వాటిల్లుతుంది. ఇప్పటికే వందలాది ఎకరాలు నదీగర్భంలో కలిసిపోయాయి. ఎంతో మంది రైతులు కూలీలుగా మారిపోయారు. లంకలు కోతకు గురైన ప్రదేశం కూడా పెరవలి మండలంలోనే అధికంగా ఉండడంతో రైతులు భూములు లేక ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికే ఉసులుమర్రు, కడింపాడు గ్రామాల వద్ద పూర్తిగా లంకభూములు నదీగర్భంలో కలిసిపోయాయి. ప్రస్తుతం కానూరు అగ్రహారం, ఉసులుమర్రు, కాకరపర్రు, తీపర్రు వద్ద లంక భూములు కోతకు గురవ్వడంతో రైతులు భయాందోళనలు చెందుతున్నారు. గత 20 ఏళ్లలో తీపర్రుకు చెందిన 400 ఎకరాలు కోతకు గురై నదిలో కలిసిపోయింది. అక్కడ అంత నదిగా మారిపోయింది. ఈ ఏడాది తిపర్రులోనే 10 ఎకరాలు, ఉసులుమర్రు, ఖండవల్లి, కాకరపర్రు వద్ద 40 ఎకరాలు నదీగర్భంలో కలిసిపోయాయని రైతులు చెబుతున్నారు.

గ్రోయిన్లు శిథిలమవడంతో..

లంక భూముల కోత నివారణకు గోదావరి కన్సర్వెన్సీ ఇరవై ఏళ్లలో ఎలాంటి చర్యలు తీసుకోలేదు. కోతను అరికట్టేందుకు నదీ గర్భంలో గ్రోయిన్లు నిర్మించాలని రైతులు పలుమార్లు అధికారులకు, ప్రజాప్రతినిధులకు మొరపెట్టుకున్నా ప్రయోజనం లేకపోయింది. ఎప్పుడో నిర్మించిన గ్రోయిన్లు శిథిలం కావడంతో భూములు కోతకు గురవతున్నాయని వాపోతున్నారు. ఎంతో సారవంతమైన ఈ భూములు కోల్పోవడం వలన రైతులు కూలీలుగా మారిపోతున్నారు. నదీ గర్భంలో కొత్త లంకలు ఏర్పడుతున్నా గట్టు వరకూ లంకలు కోతకు గురవ్వడంతో భవిష్యత్‌లో ప్రమాదాలు జరగవచ్చని ఆందోళన చెందుతున్నారు.


తీపర్రు వద్ద గోదావరి మధ్యలో మిగిలిన లంక

అధికారులు పట్టించుకోకపోవడంతో..

ఉసులుమర్రు వద్ద 100 ఎకరాలు, కడింపాడు వద్ద 100 ఎకరాలు నదీగర్భంలో కలిసిపోవడంతో అక్కడ గట్టుకు 10 నుంచి 20 మీటర్ల వరకే లంక మిగిలింది. ఇటువంటి పరిస్థితి మిగిలిన గ్రామాల వద్ద జరగకుండా చూడాల్సిన అధికారులు నిమ్మకునీరెత్తినట్టు వ్యవహరించడంతో లంక భూములు కోతకు గురవుతున్నాయి.

నిధులు మంజూరు కాక..

గత మూడేళ్లుగా అధికారులు గ్రోయిన్ల నిర్మాణం కోసం అంచనాలు తయారు చేసి ప్రభుత్వానికి పంపిస్తున్నా నిధులు మాత్రం మంజూరవ్వడం లేదు. గత ఏడాది పెండ్యాల నుండి సిద్ధాంతం వరకు గోయిన్ల నిర్మాణానికి రూ.50 కోట్ల అంచనాలతో ప్రభుత్వానికి నివేదిక అధికారులు సమర్పించారు. అనుమతులు వచ్చే వరకు లంకలు కోతకు గురవ్వక తప్పే పరిస్థితి లేదు.

వరద వస్తే గుబులే..



గ్రోయిన్లు నిర్మించమని అధికారుల చుట్టూ ప్రదక్షిణలు చేయడమే తప్ప పనులు మాత్రం జరగడం లేదు. గోదావరికి వరద వచ్చినప్పుడల్లా లంకలు కోతకు గురవుతున్నాయి. రైతుల గుండెల్లో గుబులు పట్టుకుంటోంది.

– కంటిపూడి సూర్యనారాయణ

భూములు కోల్పోతూ



వరదల వలన ఇప్పటికే గ్రామంలో సుమారు 400 ఎకరాలు నదీగర్భంలో కలిసిపోయింది. ఉన్న లంకను కాపాడుకుందామని అధికారులకు, ప్రజాప్రతినిధులకు ఫిర్యాదులు చేస్తూనే ఉన్నాం. గ్రోయిన్లు గురించి పట్టించుకునే నాథుడే లేక రైతులు పంటభూములను కోల్పోతున్నారు.

–నందమూరి నారాయణరావు లంకరైతు తీపర్రు

ఇసుక ర్యాంపుల్లో నిరంతర పర్యవేక్షణ


పెండ్యాల ఇసుక ర్యాంపులో స్టాక్ రిజిస్టర్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్ ప్రశాంతి, ఆర్డీఓ రాణి సుస్మిత

నిడదవోలు రూరల్: ఇసుక ర్యాంపుల్లో నిరంతర పర్యవేక్షణ ఉండేలా ప్రత్యేక చర్యలు తీసుకున్నట్లు కలెక్టర్ పి.ప్రశాంతి తెలిపారు. మండలంలోని పెండ్యాల, జీడిగుంట, పందలపర్రు ఇసుక ర్యాంపులను గురువారం ఆమె ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రశాంతి మాట్లాడుతూ ఉచిత ఇసుక విధానం కచ్చితంగా అమలు చేయాలని, జిల్లా శాండ్ కమిటీ నిర్ణయించిన ధరలకే లోడింగ్ చార్జీలు వసూలు చేయాలని ఆదేశించారు. ఎవరైన అక్రమంగా ఇసుక తరలిస్తే క్రిమినల్ కేసులు నమోదు చేయాలన్నారు. అనంతరం స్టాక్ పాయింట్‌లలో ఇసుక నిల్వల రిజిస్టర్‌ను పరిశీలించారు. కొవ్వూరు ఆర్డీఓ రాణి సుస్మిత, తహసీల్దార్ నాగరాజు నాయక్, ఎస్సై కె.వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

స్థానిక సంస్థల మనుగడకు బడ్జెట్టే కీలకం


సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీవో

పెరవలి: స్థానిక సంసల్లో అన్ని శాఖల సమన్వయంతో వనరుల మేరకు బడ్జెట్టు తయారు చేసుకోవాలని జిల్లా ట్రైనింగ్ మేనేజర్ ప్రశంగరాజు తెలిపారు. స్థానిక మండల పరిషత్ సర్వ సభ్య సమావేశంలో గురువారం పంచాయతీలు, మండల పరిషత్, పశు సంవర్ధక శాఖ, వ్యవసాయ శాఖ, డ్వాక్రా సీఏలు, ఐసీడీఎస్ అధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుడు చక్రపాణి, ఎంపీడీఓ సీహెచ్ వెంకట రమణ, సూపరింటెండెంట్ ఘంటా శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శులు,డ్వాక్రా సీఏలు పాల్గొన్నారు.

తాళ్లపూడి: గ్రామాల్లో ప్రజల వసరాలను తీర్చడానికి ప్రణాళికలు తయారు చేయాలని ఎంపీడీవో బి.వెంకటరమణ తెలిపారు. తాళ్లపూడి మండల పరిషత్ కార్యాలయంలో గురువారం మండలంలోని అధికారులకు, పంచాయతీ కార్యదర్శులతో గ్రామాల అభివృద్ధి ప్రణాళిక తయారీపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ ఎస్‌కే సూర్జాన్, ఈవోపీఆర్డీ కె.ఎస్.వీరన్న, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

చాగల్లు: స్థానిక సమావేశ మందిరంలో గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక (2025–2026)పై సమావేశం నిర్వహించారు. అభివృద్ధి అధికారి ఆర్.శ్రీదేవి మాట్లాడారు. విస్తరణ అధికారి ఆర్.శ్రవణ్ కుమార్, ఏపీఎం శ్రీనివాస్, అధికారులు, కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లు, డ్వాక్రా వీఓఏలు పాల్గొన్నారు.

నిడదవోలు రూరల్: గ్రామ పంచాయతీల ఆదాయ వనరులు పెంచేందుకు ప్రణాళికలు రూపొందించాలని జిల్లా ట్రైనింగ్ మేనేజర్ జి.ప్రసంగిరాజు సూచించారు. సమిశ్రగూడెం మండల పరిషత్ కార్యాలయంలో గ్రామ పంచాయతీలలో 2025–26 వార్షిక ప్రణాళికలు తయారీపై అధికారులకు మండలస్థాయి శిక్షణా కార్యక్రమం జరిగింది. ఎంపీడీఓ డి.లక్ష్మినారాయణ, తహసీల్దార్ బి.నాగరాజు నాయక్, అధికారులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

నల్లజర్ల: రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న గుండెపోటుతో మృతి చెందిన నల్లజర్లకు చెందిన కళ్లెం దుర్గాప్రసాద్ కుటుంబానికి అంబేడ్కర్ వాదులు రూ.35వేలు, అంబేడ్కర్ యూత్ అధ్యక్షుడు బొందల శ్రీనివాస్ రూ.5వేలు మొత్తం రూ.40వేలను గురువారం అంబేడ్కర్ యూత్ సభ్యులు అందజేశారు. అనిల్‌కుమార్, శ్రీను, కాంతారావు, వెంకటసుబ్బారావు, శ్రీనివాస్, వెంకటేశ్వరావు, ఏలేశ్వేరావు, శ్రీను, బాలాజీ, కిరణ్, సురేష్‌కుమార్ పాల్గొన్నారు.

ప్రజా సమస్యలు పరిష్కరించాలి

నిడదవోలు: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా సమస్యలు పరిష్కారానికి కృషి చేయాలని సీపీఎం నాయకులు జువ్వల రాంబాబు డిమాండ్ చేశారు. సీపీఎం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఈనెల 8వ తేదీ నుంచి నిర్వహిస్తున్న ప్రజాపోరు కార్యక్రమం ముగింపు సందర్భంగా స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద గురువారం ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కె.గోపి, షాహీ, డొంకా రమేష్, వీరరాఘవులు, చరిత, వెంకమ్మ తదితరులు పాల్గొన్నారు.

కొవ్వూరు: కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలపై పన్నుల రూపంలో పెనుభారం మోపుతున్నాయని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు ఎం.సుందరబాబు పేర్కొన్నారు. స్థానిక బస్టాండ్ సెంటర్‌లో ప్రభుత్వ విధానాలకు నిరసన వ్యక్తం చేశారు. విద్యుత్ చార్జీలు, ధరలు తగ్గించాలని కోరుతూ ప్లకార్డులు ప్రదర్శించారు. భవన నిర్మాణ కార్మికులు,పలువురు నాయకులు పాల్గొన్నారు.

సీపీఎం ఆధ్వర్యంలో..

చాగల్లు: ప్రజా సమస్యలను రాష్ట్రంలో అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని జిల్లా రైతు సంఘం కార్య దర్శి గారపాటి వెంకట సుబ్బారావు డిమాండ్ చేశారు. రైతు సంఘం, సీపీఎం ఆధ్వర్యంలో ప్రజా సమస్యలపై గురువారం తహసీల్దార్ కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. అనంతరం అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రైతు సంఘం నాయకులు మాట్లాడుతూ రైతులకు ఇప్పటివరకు ఏ విధమైన రైతు భరోసా సొమ్ములు ఇవ్వలేదని, కరెంటు వ్యవసాయానికి రోజుకు 9 గంటలు ఇవ్వడం లేదని, రైతులకు నాణ్యమైన విత్తనాలు ప్రభుత్వం పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. కంకటాల బుద్ధుడు, కామిశెట్టి దుర్గారావు, షేక్ ఆదం, కె.తాతారావు తదితరులు పాల్గొన్నారు.

అందరికీ క్యాన్సర్ పరీక్షలు

పెరవలి: రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అందరికీ క్యాన్సర్ పరీక్షలు కార్యక్రమం విజయవంతం చేయడానికి వైద్య సిబ్బంది కృషి చేయాలని కానూరు పీహెచ్‌సీ వైద్యాధికారి పి.తేజశ్రీ తెలిపారు. నడుపల్లిలో గురువారం అందరికీ క్యాన్సర్ పరీక్షలు కార్యక్రమం ప్రారంభించారు. ప్రతి గ్రామంలో 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికీ ఈ పరీక్షలు చేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు హేమరాజు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

25 నుంచి 108 ఉద్యోగుల సమ్మె

తాళ్లపూడి: ఈ నెల 25వ తేదీ నుంచి సమ్మె చేపట్టనున్నట్టు 108 ఉద్యోగులు పేర్కొన్నారు. గురువారం ఎంపీడీఓ వెంకట రమణకు, తహసీల్దార్ బి.రవీంద్రనాథ్‌లకు సమ్మె నోటీసులను అందజేశారు. ప్రభుత్వం తమ సమస్యలను పరిష్కరించాలని తాళ్లపూడి 108 సిబ్బంది కోరారు. తాళ్లపూడి లోకేషన్ పైలెట్ నానాజీ, పైలెట్ భీమరాజు, ఈఎంటీలు జగపతి కుమార్, నందిరాజు పాల్గొన్నారు.

కొవ్వూరు: తమ సమస్యలు పరిష్కరించుకుంటే ఈనెల 25వ తేదీ నుంచి నిరవధిక సమ్మె చేపడుతు న్నట్టు 108 సిబ్బంది గురువారం ఎంపీడీవో కె.సుశీల, తహసీల్దార్ ఎం.దుర్గా ప్రసాద్‌లకు యూనియన్ నాయకులు సమ్మె నోటీసు అందజేశారు. యూనియన్ నాయకులు టి.రామా రావు,సీహెచ్ పోసిబాబు, ఎస్.గోపాలకృష్ణ సమ్మె నోటీసు అందజేసిన వారిలో ఉన్నారు.

తరగతి గదిలోనే దేశ భవిష్యత్తు


బాలల దినోత్సవంలో పాల్గొన్న సీఐ నాయక్

నల్లజర్ల: దేశ భవిష్యత్తు తరగతి గదిలోనే నిర్ణయమవుతుందని సీఐ నాగేశ్వర నాయక్ అన్నారు. నల్లజర్లలో గురువారం నిర్వహించిన బాలల దినోత్సవానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థుల ఉన్నతిని ఆశిస్తూ మాట్లాడారు. అంతకు ముందు మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం పర్యావరణ పరిరక్షణపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. పాఠశాల చైర్మన్ జానకీదేవి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సహకార రంగం బలోపేతంపై దృష్టి

కొవ్వూరు: సహకార రంగం బలోపేతంపై దృష్టి సారించాలని, సంఘ సభ్యులకు మరింత మెరుగైన సేవలు అందించే విధంగా కృషి చేయాలని జిల్లా సహకార అధికారి ఆర్.శ్రీరాములు నాయుడు పేర్కొన్నారు. సహకార వారోత్సవాల్లో భాగంగా పశివేదల ఎల్‌పీసీఎస్ కార్యాలయం వద్ద సహకార పతాకాన్ని డీసీవో ఎగురవేశారు. అనంతరం సహకార రంగంపై చర్చాగోష్టి నిర్వహించారు.ఈనెల 14వ తేదీ నుంచి 20వ తేదీ ఈ వారోత్సవాలు కొనసాగుతాయన్నారు. డివిజనల్ కో–ఆపరేటివ్ అధికారి వి.కృష్ణ కాంత్,సబ్ డివిజనల్ సహకార అధికారి కె.సుబ్బారావు,రిటైర్డు డీసీవో ఉమామహేశ్వరరావు, సొసైటీ కార్యదర్శులు కరుటూరి శ్రీనివాసరావు, కరిబండి ప్రసాద్, డివిజన్ పరిధిలోని 58 సొసైటీ కార్యదర్శులు పాల్గొన్నారు.

పుస్తకాలు చదవడం అలవరుచుకోవాలి

- మున్సిపల్ కమిషనర్ నాగేంద్రకుమార్
- గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభం


పెరవలి సభలో మాట్లాడుతున్న ఎంఈఓ బాల సుబ్రహ్మణ్య స్వరూప్

కొవ్వూరు: విద్య, విజ్ఞానాన్ని ఎవరు దొంగిలించలేరని, ప్రతి రోజు పుస్తకాలు చదవడం అలవరుచుకోవాలని మునిసిపల్ కమిషనర్ టి.నాగేంద్రకుమార్ పేర్కొన్నారు. గురువారం పట్టణంలో ప్రథమ శ్రేణి శాఖ గ్రంథాలయ వారోత్సవాలను ఆయన ప్రారంభించారు. ముందుగా జ్యోతిప్రజ్వలన చేసి, గాంధీజీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం విద్యార్థులకు సీనియర్స్, జూనియర్స్ విభాగంలో విద్యార్థులకు ప్రకృతి అందాలు అనే అంశాలపై చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. ప్రథమ శ్రేణి శాఖ గ్రంథాలయం గ్రేడ్–1 లైబ్రేరియన్ జీవీవీఎన్ త్రినాథ్, సంస్కృత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గోవర్ధన శ్రీనివాసమూర్తి తదితరులు పాల్గొన్నారు.

నల్లజర్ల: స్థానిక శాఖా గ్రంథాలయంలో వారోత్సవాలను అధ్యక్షుడు జి.సుశీల ప్రారంభించారు. విద్యార్థులకు స్వచ్ఛభారత్, చదువంటే నాకిష్టం అంశాలపై పోటీలు నిర్వహించారు. ఉపాధ్యక్షుడు జి.శ్రీరామ్మూర్తి, ఎంపీడీఓ సింహాద్రి, ఎంఈఓ సత్యనారాయణ, గ్రామకార్యదర్శి కిషోర్, గ్రంథపాలకురాలు ఏవీ రమణ పాల్గొన్నారు.

ఉండ్రాజవరం: గ్రంథాలయాలను సందర్శించి, వివిధ వార్తా పత్రికలు, వార, మాస పత్రికలు, గ్రంథాలు చదివి జ్ఞానాన్ని పెంచుకోవాలని ఈవోపీఆర్డీ కె.ఆంజనేయ శర్మ అన్నారు. లైబ్రేరియన్ గుత్తికొండ కృష్ణారావు ఆధ్వర్యంలో ఉండ్రాజవరం శాఖాగ్రంథాలయంలో గురువారం జాతీయ పతాకాన్ని ఆయన ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అభివృద్ధి కమిటీ సభ్యులు ఆకెళ్ల శ్రీనివాసు, పాఠకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

చాగల్లు: మండలంలో చాగల్లు , చంద్రవరం శాఖ గ్రంథాలయంలో జాతీయ గ్రంథాలయ వారోత్సవములు గురువారం ఘనంగా ప్రారంభించారు. చాగల్లులో జరిగిన కార్యక్రమంలో మండల విద్యాధికారులు సీహెచ్ సుభాకర్, యు గురునాథం పాల్గొని మాట్లాడారు. అనంతరం విద్యార్థులకు చిత్రలేఖనం పోటీ నిర్వహించారు. చిత్రలేఖనం పోటీలో 134 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు పి.వీ రాజు, రిటైర్డ్ టీచర్ వి.గంగాధర్, గ్రంథాలయ అధికారి గద్దె శ్రీనివాసరావు పాల్గొన్నారు.

తాళ్లపూడి: పుస్తక పఠనం ద్వారా విజ్ఞానాన్ని పెంపొందించుకుని జీవితంలో అభివృద్ధిని సాధించవచ్చునని తహసీల్దార్ బి.రవీంద్రనాథ్ అన్నారు. తాళ్లపూడి శాఖ గ్రంథాలయంలో 57వ గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభించారు. గోవూరు రైస్‌మిల్లర్ల సంఘం అధ్యక్షుడు సింహాద్రి జనార్దనరావు, తహసీల్దార్ చేతుల మీదుగా సరస్వతీదేవి విగ్రహాలకు పూల మాలు వేసి గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభించారు. ఏఎస్‌వో జె.వెంకటేశ్వరరావు, రీడర్స్ ఫోరం గుండుబోగుల ఆదినారాయణ, సీహెచ్ ఆంజనేయులు,పాఠకులు పాల్గొన్నారు.

పెరవలి: మండలంలోని ముక్కామల, పెరవలి, తీపర్రు గ్రామాల్లోని గ్రంథాలయాల 57వ వారోత్సవాలను ఘనంగా గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ బాల సుబ్రహ్మణ్య స్వరూప్, గ్రంథాలయ అభివృద్ధి కమిటీ చైర్మన్లు కడియాల సాయిరామ్, కంటిపూడి సూర్యనారాయణ, ఆయా గ్రామాల సర్పంచ్‌లు కేతా త్రిమూర్తులు, గంగోలు సీతమ్మ, కోటిపల్లి శ్రీదేవి, ఎంపీటీసీ సభ్యురాలు రాపాక ప్రమీల తదితరులు పాల్గొన్నారు.